# తెలంగాణ ప్రతీక.. బతుకమ్మ పండగ


దూలపల్లిలోని శ్రీదుర్గామాత ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న భక్తులు


నార్త్ ఎన్‌సీఎల్ కాలనీలో జరిగిన సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు


వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో బతుకమ్మ వద్ద దాండియా ఆడుతున్న మహిళలు






వాటర్‌వర్క్స్ కార్యాలయంలో నిర్వహించిన పూజల్లో జీఎం శ్రీధర్‌రెడ్డి, ఉద్యోగులు


వైష్ణవి ఎన్‌క్లేవ్‌లోని శ్రీరేణుకాఎల్లమ్మను పండ్లతో అలంకరించిన దృశ్యం



దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో కనులపండువగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవార్ల ఆలయాల్లో కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గాజులరామారం శ్రీచిత్తారమ్మ, సూరారం కట్టమైసమ్మ లు సర్వస్వతీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కుత్బుల్లాపూర్ వాటర్‌వర్క్స్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాచుపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీకి చెందిన మహిళా సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.

– కుత్బుల్లాపూర్


వాటర్‌వర్క్స్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు


బాచుపల్లిలోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో బతుకమ్మ ఆడుతున్న మహిళా సిబ్బంది

## బీఆర్‌ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం


పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ నీలారెడ్డి

**కుత్బుల్లాపూర్:** బీఆర్‌ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమని, అందుకే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ కార్పొరేషన్ 26వ డివిజన్ పరిధి మధురానగర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కార్యక్రమంలో టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రగతి నగర్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్ రమేష్ లు తమ సభ్యులతో బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

◆ జగద్గిరిగుట్ట వెంకటేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ వేణుయాదవ్ ఆధ్వర్యంలో మఖ్దుమ్‌నగర్‌కు చెందిన గణేష్ మిత్రబృందం, సోమయ్య నగర్‌లోని విజ్ఞాన వినాయక యూత్ అసోసియేషన్, మఖ్దూమ్ నగర్‌లోని జై శ్రీరామ్ యూత్, పాలాల బస్తీ లోని శివాజీ యూత్, జై మాత యూత్ అసోసియేషన్ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

◆ కుత్బుల్లాపూర్ పెయింటర్ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాంచందర్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యేకు మద్దతుగా పార్టీలో చేరారు.

## కారులో అకస్మాత్తుగా మంటలు



**కుత్బుల్లాపూర్:** రన్నింగ్‌లో ఉన్న కారులో నుంచి మంటలు రావడంతో ఒక్కసారిగా డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి కిందికి దిగి చూసే లోపే కాలి బూడిదైన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ కిష్టాపూర్ ప్రాంతానికి చెందిన జనార్దన్ ఫోర్డ్ కార్‌ను డ్రైవింగ్ చేసుకుంటూ మేడ్చల్ నుంచి సుచిత్ర వైపు వెళ్తుండగా మహేంద్ర షోరూం వద్ద ఒక్కసారిగా కారులో నుంచి పొగలు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన జనార్దన్ కిందికి దిగి చూసేలోపు మంటలు వ్యాపించాయి. క్షణాల్లో కారు కాలి బూడిద కావడం విశేషం. ఇంజిన్‌లో తలెత్తిన సమస్యతో మంటలు వ్యాపించి ఉంటాయని డీఆర్‌ఎఫ్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాత్రికి రాత్రే బస్‌షెల్టర్ తొలగింపు

నిరసనకు దిగిన స్థానికులు


బస్ షెల్టర్ తొలగించిన ప్రాంతం వద్ద నిరసన తెలుపుతున్న మదర్ థెరిస్సా అసోసియేషన్ సభ్యులు

**నిజాంపేట్:** నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పలో ప్రజల సౌకర్యార్థ మదర్‌థెరిస్సా అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్‌ను రాత్రికిరాత్రి తొలగించడంపై శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ స్థానికంగా ఉండే రమేష్‌కు చెందిన భవనానికి అడ్డుగా ఉందని ప్రజలకు ఉపయోగపడే బస్‌షెల్టర్‌ను తొలగించారని, అతన్ని ప్రశ్నిస్తే జీవో 59 కింద దరఖాస్తు చేశానని చెబుతున్నాడని వాపోయారు. దీనిపై కార్పొరేషన్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అసోసియేషన్ సభ్యులు పితాని శ్రీనివాసరావు, ముంగండ వెంకటేశ్వరరావు, పోచారం ప్రభాకర్‌రెడ్డి, అత్తోట నాగభూషణం, మానేపల్లి నర్సింగరావు, శ్రీనివాసరావు, అద్దంకి శ్రీనివాసరావు, పోతుల శ్రీనివాసరావు, సలాడి శివ, డెక్కపాటి బుజ్జీ, మూర్తి తదితరులు ఉన్నారు.

## 'బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ప్రతిపక్షాలకు నిద్ర లేకుండా చేస్తోంది'

**దుండిగల్:** బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రతిపక్షాలకు నిద్ర లేకుండా చేస్తోందని.. బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలిసి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో 70కు పైగా సీట్లు సాధించి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి.. ఢిల్లీ, గుజరాత్ అహంకారానికి ఈ ఎన్నికలు నిదర్శనమన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు. ప్రజలు మెచ్చే పథకాలను సీఎం కేసిఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల మేనేఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు.

◆ అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలు లబ్ధిపొందేలా రూ.5లక్షల బీమా కల్పించడం గొప్ప నిర్ణయమన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించినప్పటి నుంచి కాంగ్రెస్, బీజేపీలకు మైండ్ బ్లాంక్ అయ్యిందన్నారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధే తమను గెలిపిస్తాయన్నారు. నియోజకవర్గంలో రూ.కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులను చేపట్టామని, ఇక్కడ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎన్నికల మేనిఫెస్టోను చూపిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే

## 'మైనార్టీలను బీఆర్‌ఎస్ మోసం చేసింది'

**కుత్బుల్లాపూర్:** మైనార్టీలకు రిజర్వేషన్ల విషయంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మైనార్టీలను కలిసి వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే రిజర్వేషన్లతో పాటు ఇతర పథకాలను వర్తింపజేస్తామన్నారు.

## వీధి కుక్కల దాడి

**కుత్బుల్లాపూర్:** వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ ఎన్‌సీఎల్‌కాలనీలో వారం రోజుల వ్యవధిలో ఓ పాపని గాయపరిచిన విషయాన్ని మరిచిపోక ముందే షాపూర్‌నగర్ హెచ్‌ఎంటీ సొసైటీ ప్రాంతంలో ఓ పిచ్చికుక్క వీరంగం చేసింది. ఏకంగా దారిన పోయే ముగ్గురిని కరిచింది. తీవ్ర రక్తస్రావం కావడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై గురువారం రాత్రి వెటర్నరీ సిబ్బందికి ఫోన్‌లో సమాచారం అందించగా వారు శుక్రవారం ఉదయం సిబ్బందితో వచ్చినప్పటికీ సదరు కుక్క మాత్రం దొరకలేదు. పలుచోట్ల వెతికినప్పటికీ ఫలితం లేకుండా పోవడంతో వారు వెనుదిరిగారు. అయితే సదరు కుక్క దొరకకపోవడంతో స్థానికులు భయాందోళనలో ఉన్నారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**కుత్బుల్లాపూర్:** ప్రజా సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ పథకాలు అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీని కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వీటిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో ఫోన్లలో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును మర్యాదపూర్వకంగా కలవగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా దుర్గ మాలధారులు విజయదశమిని పురస్కరించుకుని నిర్వహించే పూజకు రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఇంట్లో విలువైన వస్తువులు పెట్టి ఊళ్లకు వెళ్లొద్దు

**దుండిగల్:** దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని దుండిగల్ పోలీస్‌స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. పలు ప్రాంతాల్లో ఆటోలను తిప్పుతూ ప్రచారం చేశారు. అదే విధంగా ఆయా అపార్ట్‌మెంట్‌లు, కాలనీలు, వెంచర్లు, అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... పండుగ నేపథ్యంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతాయని అన్నారు. వాటిని నివారించేందుకు పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఊరికి వెళ్లే వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. చుట్టు పక్కల వారిని అప్రమత్తం చేయాలని.. విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకూడదని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలతో పాటు దొంగతనాలను నివారించవచ్చన్నారు. ప్రతి రోజు తమ సిబ్బంది క్రమం తప్పకుండా గస్తీ కాస్తారని.. ఆయా ప్రాంతాల్లో పని చేసే సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలన్నారు.